# ఆంధ్రప్రదేశ్ ఆర్థిక వ్యవస్థ

1. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అవతరణ?

జ. నవంబర్ 1, 1956

2. 1956లో ఆంధ్రప్రదేశ్ జనాభా?

జ. 3.36 కోట్లు

3. 1956లో భారతదేశ తలసరి ఆదాయం?

జ. 236 రూ.

4. 1956లో రాష్ట్ర తలసరి ఆదాయం?

జ. 174 రూ.

5. 1955-1956వ సంవత్సరంలో రాష్ట్ర నికర ఆదాయం?

జ. 584 కోట్లు

6. ఆర్థిక వ్యవస్థ ఎన్ని రకాలు, అవి?

జ. 3 ప్రాథమిక రంగం ద్వితీయ రంగం తృతీయ రంగం

7. ప్రాథమిక రంగంలోని కార్యకలాపాల్లో ప్రముఖమైంది?

జ. వ్యవసాయం

8. వ్యవసాయం, పశుపోషణ, అటవీ సంపద, మత్స్య పరిశ్రమ, గనుల తవ్వకం, క్వారీయింగ్ లాంటివి ఏ రంగానికి సంబంధించినవి?

జ. ప్రాథమిక రంగం

9. ప్రాథమిక రంగం ద్వారా రాష్ట్రానికి 1955-56 సంవత్సరాల్లో ఎంత ఆదాయం లభించింది?

జ. 64.5 శాతం

10. పారిశ్రామిక ఉత్పత్తి, కట్టడాలు, నిర్మాణాలు, విద్యుత్, గ్యాసు, నీటిసరఫరా ఏ రంగానికి సంబంధించినవి?

జ. ద్వితీయ రంగం

11. ద్వితీయ రంగం ద్వారా రాష్ట్రానికి 1955-56 సంవత్సరాల్లో ఎంత శాతం ఆదాయం లభించింది?

జ. 9 శాతం

12. ప్రభుత్వ, ప్రైవేటు సంస్థల సేవలు, ఇళ్ల స్థలాలు, రైల్వేలు, తంతి తపాలా, గోదాములు, వార్తా సంబంధాలు, వ్యాపారం, బ్యాంకులు, రక్షణ, విద్య, ఆరోగ్యం, బీమా సంస్థలు ఏ రంగం?

జ. తృతీయ రంగం

13. తృతీయ రంగం ద్వారా రాష్ట్రానికి 1955-56 సంవత్సరాల్లో ఎంత శాతం ఆదాయం లభించింది?

జ. 26.5 శాతం

14. 1961 సంవత్సరంలో ఎంత శాతం మంది కార్మికులు, వ్యవసాయ రంగంలో ఉన్నారు?

జ. 68 శాతం

15. 1955-56 సంవత్సరాల్లో ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ రంగ నికర సాగుభూమి వైశాల్యం?

జ. 112.90 లక్షల హెక్టార్లు(41.8 శాతం)

16. 1955-56 లో రాష్ట్రంలోఉన్న పరిశ్రమలన్నీ ఎటువంటివి?

జ. సనాతనమైనవి

17. 1955 సంవత్సరం నాటికి మన రాష్ట్రంలో ఎంత శాతం విద్యుచ్ఛక్తి ఆవిరి(థర్మల్-బొగ్గు) శక్తితో జరిగింది?

జ. 74 శాతం

18. పారిశ్రామిక, వాణిజ్య వినియోగానికి ఎంత శాతం విద్యుచ్ఛక్తి వాడడం జరిగింది?

జ. 65 శాతం

19. 1955 సంవత్సరం నాటికి విద్యుదీకరణ జరిగిన పట్టణాలు, గ్రామాల సంఖ్య?

జ. 637

20. 1955-56 సంవత్సరంలో తృతీయరంగం నుంచి లభించిన సేవల విలువ?

జ. 246 కోట్లు

21. ఎన్ని సంవత్సరాలకు ఓసారి జనాభా లెక్కిస్తారు?

జ. 10 సంవత్సరాలు

22. 1951 లో ఆంధ్రప్రదేశ్ జనాభా 3.11 కోట్లు ఉండగా 2001 నాటికి ఎంతకు పెరిగింది?

జ. 7.57 కోట్లు

23. భౌగోళికంగా ఆంధ్రప్రదేశ్ ఎన్నో పెద్ద రాష్ట్రంగా చెప్పొచ్చు?

జ. 4వ

24. ఆంధ్రప్రదేశ్ భౌగోళికంగా ఎన్ని లక్షల హెక్టార్ల భూమిని కలిగి ఉంది?
జ. 2,75,068 చ.కి.మీ

25. భారతదేశంలో తూర్పుతీర ప్రాంతంలో వెలిసిన ఆంధ్రప్రదేశ్ ఎన్ని కిలోమీటర్లు పొడవున సముద్ర తీరం కలిగి ఉంది?
జ. 974 కి.మీ.

26. భారతదేశానికి అన్నపూర్ణగా, దక్షిణాది ధాన్యాగారంగా పేరు గాంచిన రాష్ట్రం?
జ. ఆంధ్రప్రదేశ్

27. ప్రస్తుతం దేశంలో ఆహారధాన్యాల ఉత్పత్తి విషయంలో ఆంధ్రప్రదేశ్ స్థానం?
జ. తృతీయ స్థానం

28. 1955-56 సంవత్సరాల్లో ఆంధ్రప్రదేశ్‌లో ఆహార ధాన్యాల ఉత్పత్తి?
జ. 56.24 లక్షల టన్నులు

29. 2007- 08లో ఆహార ధాన్యాల ఉత్పత్తి 198.17 లక్షల టన్నులు ఉండగా ఇది 2008-09 నాటికి ఎంతకు పెరిగింది?
జ. 204.04 లక్షల టన్నులు

30. 2007 జూలై 21 హైదరాబాదులో ప్రధానమంత్రి డా. మన్మోహన్‌సింగ్ సమక్షంలో జరిగిన సమీక్షా సమావేశంలో ఆంధ్రప్రదేశ్ తీర్మానం పేరుతో దేన్ని ప్రారంభించారు?
జ. జాతీయ ఆహార భద్రత మిషన్

31. 2000-2001 సంవత్సరంలో వ్యవసాయ ఉత్పత్తి సూచీ 130.32గా ఉంటే అది 2007-08 నాటికి ఎంతకు పెరిగింది?
జ. 143.36

32. ఆంధ్రప్రదేశ్ పరిశ్రమలను ఏ విధంగా వర్గీకరించొచ్చు?
జ. భారీ, మధ్య తరహా, చిన్న, లఘు పరిశ్రమలు

33. ఆంధ్ర ప్రదేశ్‌లో 31-03-2009 నాటికి, 4703 సూక్ష్మ, చిన్న, మధ్య తరహా సంస్థల ద్వారా ఎంత మందికి ఉపాధి కల్పించారు?
జ. 92,229

34. 1960-70 మధ్య పారిశ్రామికాభివృద్ధి చాలావరకు ఎక్కడ కేంద్రీకృతమైంది?
జ. హైదరాబాదు, విశాఖపట్నం

35. తృతీయ రంగాన్ని ఏ రంగమని కూడా అంటారు?

జ. సేవా రంగం

36. 2008-09 సంవత్సరంలో సేవారంగం వృద్ధి రేటు?

జ. 10.06

37. 2006-07 సంవత్సరంలో ఎగుమతుల విలువ?

జ. రూ. 18,582 కోట్లు

38. ఐటీ రంగం ద్వారా 1.87 లక్షల మందికి, ఉపాధి కల్పించి ఎంత ఆదాయం సమకూర్చుతుంది?

జ. రూ. 18,582 కోట్లు

39. గోదావరి, కృష్ణా, పెన్నా, వంశధార వంటి ముఖ్య నదులతోపాటు ఆంధ్రప్రదేశ్‌లో ప్రవహిస్తున్న ఇతర చిన్న నదులు?

జ. 36

40. ఆంధ్రప్రదేశ్‌ను ఏ రాష్ట్రంగా పిలుస్తారు?

జ. నదుల రాష్ట్రం

41. నది వ్యవస్థ ద్వారా ఎన్ని టి.ఎం.సి.ల జలాలను నీటిపారుదల సౌకర్యాల ద్వారా రాష్ట్ర వ్యవసాయానికి అందించే అవకాశం ఉంది?

జ. 2764 టి.ఎం.సి.

42. వాస్తవానికి రాష్ట్రంలో వివిధ ప్రాజెక్టుల ద్వారా ఎన్ని టి.ఎం.సి.ల నదీ జలాలు వినియోగం అవుతున్నాయి?

జ. 1765 టి.ఎం.సి.

43. సుమారుగా ఎన్ని టి.ఎం.సి.ల జలాలు సముద్రం పాలవుతున్నాయి?

జ. 4000 టి.ఎం.సి.

44. 2000 సంవత్సరంలో రాష్ట్రంలో ఎన్ని ఎంసీఎంల నీటిని వివిధ అవసరాలకు ఉపయోగించారు?

జ. 65,169 ఎంసీఎం

45. ప్రస్తుతం నదీ వ్యవస్థ ద్వారా ఎన్ని లక్షల ఎకరాల భూమి సాగవుతుంది?

జ. 34 లక్షల ఎకరాలు

46. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం జలయజ్ఞం అనే కార్యక్రమాన్ని ఏ సంవత్సరంలో ప్రారంభించింది?

జ. 2004

SAKSHI

47. ప్రస్తుతం ఆంధ్రరాష్ట్రంలో ఏ పథకాలు అమలవుతున్నాయి?

జ. జలయజ్ఞం, సజల స్రవంతి పథకాలు

48. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్యుత్ మండలి ఎప్పుడు ఏర్పాటైంది?

జ. 1959, ఏప్రిల్ 1

49. ఆంధ్రప్రదేశ్ విద్యుత్ మండలిని ఏ సంవత్సరంలో ఉత్పాదన సంస్థ(APGENCO), సరఫరా సంస్థ(APTRANSCO) అనే రెండు సంస్థలుగా విడగొట్టారు?

జ. 1999

50. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఏర్పడిన నాటికి విద్యుత్ స్థాపిత శక్తి ఎన్ని మెగావాట్లు మాత్రమే?

జ. 99 మెగావాట్లు

51. 1959 నుంచి 2009 నాటికి స్థాపిత శక్తి 213 మెగావాట్ల నుంచి ఎన్ని మెగావాట్లకు చేరింది?

జ. 12,427 మెగావాట్లు

52. విద్యుత్తు వినియోగదార్లు 1959లో 2.7 లక్షల నుంచి 2009 నాటికి ఎన్ని లక్షలకు పెరిగారు?

జ. 206.81 లక్షలు

53. రాష్ట్రంలో తలసరి విద్యుత్ వినియోగం 1960-61లో 19 కిలోవాట్ల నుంచి 2008-09లో ఎన్ని కిలోవాట్లకు పెరిగింది?

జ. 746 కిలోవాట్లు

54. మార్చి 2009 నాటికి రాష్ట్రంలో ఎన్ని సబ్‌స్టేషన్‌లు, ఎన్ని పంపిణీ ట్రాన్స్‌ఫార్మర్‌లు పనిచేస్తున్నాయి?

జ. 3695 సబ్‌స్టేషన్లు 6,74,217 పంపిణీ ట్రాన్స్‌ఫార్మర్‌లు

55. 2007-08 నాటికి తలసరి విద్యుత్ అత్యధికంగా వినియోగిస్తుంది?

జ. మెదక్(1252 KW )

56. 2007-08 నాటికి తలసరి విద్యుత్ అల్పంగా వినియోగిస్తుంది?

జ. శ్రీకాకుళం (284 KW)

57. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఎప్పటి నుంచి వ్యవసాయదారులకు ఉచిత విద్యుత్ సరఫరా చేయాలని నిర్ణయించింది?

జ. 14-05-2004

58. 2009-10 సంవత్సరానికి ఎన్ని కోట్లు పన్ను రాయితీ ప్రకటించింది?
జ. 3,486.15 కోట్లు

59. అందరికీ ఆరోగ్యం అనే ప్రపంచ ఆరోగ్య సంస్థ లక్ష్యాన్ని అమలుపరిచేందుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వేటిని ప్రవేశపెట్టింది?
జ. ఆరోగ్య పథకాలు

60. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఆరోగ్య శ్రీ అనే వినూత్న కార్యక్రమాన్ని ఎప్పుడు ప్రారంభించింది?
జ. 2007, ఏప్రిల్ 2

61. రాష్ట్రంలో ప్రస్తుతం హాస్పిటల్స్ సంఖ్య?
జ. 3,197

62. 2001 జనాభా లెక్కల ప్రకారం భారతదేశంలో అక్షరాస్యత శాతం?
జ. 64.84 శాతం

63. ఆంధ్రప్రదేశ్ అక్షరాస్యత శాతం?
జ. 61.12శాతం (2001 నాటికి)

64. భారత రాజ్యాంగంలోని 45వ ప్రకరణ ప్రకారం 6నుంచి 14 సంవత్సరాలులోపు బాలికలకు ఏ విద్యను అందించాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వానిది?
జ. నిర్బంధ ఉచిత విద్య

65. ప్రాథమిక విద్యను ప్రాథమిక హక్కుగా ఎప్పుడు గుర్తించారు?
జ. 2001, నవంబర్ 1

66. ప్రాథమిక విద్యను ప్రస్తుత కాలంలో ఏ విధంగా భావిస్తున్నారు?
జ. సార్వత్రిక నిర్బంధ విద్య

67. సార్వత్రిక నిర్బంధ విద్య లక్ష్యాన్ని నెరవేర్చుటకు ఏ అంశాలు తోడ్పడుతాయి?
జ. రాజీవ్ విద్యా మిషన్, సర్వశిక్షా అభియాన్

68. 2008-09 నాటికి రాష్ట్రంలో మొత్తం పాఠశాలల సంఖ్య?
జ. 98,027

69. 2008-09 నాటికి రాష్ట్రంలో ప్రాథమిక పాఠశాలలు?
జ. 65,609

70. 2008-09 ప్రకారం ప్రాథమికోన్నత పాఠశాలలు?

జ. 14,942

71. 2008-09 నాటికి 420 డిగ్రీ కళాశాలలు 48 పీజీ కోర్సులు, సుమారు ఎంత మందికి విద్యను అందిస్తున్నాయి?

జ. 3,30,853 మందికి

72. రాష్ట్రం మొత్తం మీద ఎన్ని విశ్వవిద్యాలయాలు ఉన్నాయి?

జ. 23

73. ప్రజలను, సరకులను, పదార్థాలను ఓ ప్రాంతం నుంచి మరో ప్రాంతానికి తరలించడం?

జ. రవాణా

74. ఆంధ్రప్రదేశ్‌లో అందుబాటులో ఉన్న రహదారి సౌకర్యాలను ఎన్ని మార్గాలుగా విభజించవచ్చు?

జ. నాలుగు

75. ఆంధ్రప్రదేశ్‌లో అందుబాటులో ఉన్న రవాణా సౌకర్యాలు ఏవి?

జ. రైల్వే, రోడ్డు, వాయు, జల రవాణా

76. మన రాష్ట్రంలో ప్రధానంగా ఎన్ని రైల్వే జోన్లు ఉన్నాయి?

జ. 3

77. మన రాష్ట్రంలో ఉన్న రైల్వే జోన్లు?

జ. దక్షిణ మధ్య, దక్షిణ, దక్షిణ తూర్పు

78. ఆంధ్రప్రదేశ్ రైల్వే లైన్ల మొత్తం పొడవు?

జ. 4992.56 కి.మీ.(2007-08 నాటికి)

79. 2007-08 నాటికి ఆంధ్రప్రదేశ్‌లో ఉన్న రైల్వేస్టేషన్లు?

జ. 670

80. దేశంలో అతిపెద్ద రోడ్డు రవాణా సంస్థ?

జ. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ(APSRTC)

81. 2008-09 నాటికి రాష్ట్ర రోడ్డు రవాణా రాబడి?

జ. 5,040 కోట్లు

82. 2008-09 మార్చి నాటికి రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ ఎన్ని జోన్లు, ఎన్ని డిపోలు కలిగి ఉంది?

జ. 7 జోన్లు, 202 డిపోలు

83. 2009, మార్చి నాటికి 20,704 బస్సులతో ఎన్ని లక్షల మందికి ఉపాధి కల్పించారు?

జ. 1.13 లక్షల

84. ఆంధ్రప్రదేశ్‌లో అత్యంత ఆధునిక అంతర్జాతీయ స్థాయి విమానాశ్రయాన్ని హైదరాబాద్‌లో ఎక్కడ ఏర్పాటు చేశారు?

జ. శంషాబాద్

85. దేశంలో అతి రద్దీగా ఉండి, ఆరవ స్థానంలో ఉన్న విమానాశ్రయం?

జ. హైదరాబాద్ విమానాశ్రయం

86. హైదరాబాద్ విమానాశ్రయం నుంచి నెలకు సుమారు ఎన్ని విమాన కదలికలు జరుగుతున్నవి?

జ. 7,167

87. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ప్రకృతి వరంగా లభించిన ఓడరేవు?

జ. విశాఖపట్నం

88. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఎన్ని ఓడరేవులను నిర్వహిస్తుంది?

జ. 12 చిన్న ఓడరేవులు

89. 2007 సంవత్సరంలో రాష్ట్రంలోని చిన్నరేవులు ఎన్నిమిలియన్ టన్నుల సరుకును రవాణా చేశాయి?

జ. 18.61 మిలియన్ టన్నులు

90. దేశంలో ఓడరేవుల ద్వారా అత్యధిక సరకు రవాణా చేసే రాష్ట్రాల్లో ఆంధ్రప్రదేశ్ స్థానం?

జ. రెండో స్థానం

91. ఏ లక్ష్యాన్ని చేరుకోవడానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం వివిధ గృహ పథకాలను ఆంధ్రప్రదేశ్ హౌసింగ్ బోర్డు, ఆంధ్రప్రదేశ్ హౌసింగ్ కార్పొరేషన్‌ల ద్వారా వివిధ స్థాయిల/ తరగతుల గృహ నిర్మాణాలను చేపట్టింది?

జ. అందరికీ గృహవసతి

92. 1983-84కు పూర్వం నుంచి 2008-09 వరకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం బలహీన వర్గాల కోసం నిర్మించిన ఇళ్లు?

జ. 87,70,082

93. ఏ వినూత్న పథకాన్ని మధ్యతరగతి ఆదాయవర్గాల కోసం ప్రవేశపెట్టారు?

జ. రాజీవ్ స్వగృహ

94. 2008-09లో ఆంధ్రప్రదేశ్‌లోని ఐటీ పరిశ్రమ ఎగుమతి వృద్ధిరేటు ఎంత శాతం?

జ. 20 శాతం

95. 2008-09 జాతీయ ఎగుమతుల్లో, మన రాష్ట్ర ఐటీ ఎగుమతుల శాతం?

జ. 15.20 శాతం

96. మన రాష్ట్రంలో ఐటీ పరిశ్రమను అభివృద్ధి పరిచేందుకు పట్టణ ప్రాంతాలైన వేటిని గుర్తించారు?

జ. విశాఖపట్నం, కాకినాడ, విజయవాడ, కడప, తిరుపతి

97. దేశంలో ఐటీ రంగం పనితీరులో మన రాష్ట్రం ఎన్నో స్థానంలో ఉంది?

జ. 4వ

98. ఆంధ్రప్రదేశ్ సాంకేతిక విజ్ఞాన రంగంలో ఏ విధంగా ఉంది?

జ. ఓ కేంద్రకార్యాలయం

99. నేల, నీరు, అడవులు, ఖనిజసంపద?

జ. ప్రకృతి వనరులు

100. ప్రకృతి వనరులన్నింటిని ఏమంటారు?

జ. భూమి

101. భూమి పరిమాణం ఎలా ఉంటుంది?

జ. స్థిరంగా

102. భూమి పరిమాణాన్ని అధికం చేసే శక్తి ఎవరికి లేదు?

జ. మానవునికి

103. భూ వైశాల్యంలో ఆంధ్రప్రదేశ్ ఎన్నో స్థానంలో ఉంది?

జ. 4వ

104. జనాభా విషయంలో ఆంధ్రప్రదేశ్ స్థానం?

జ. 5వ

105. దేశంలో జనాభా సంఖ్యలో ముందున్న మొదటి 5 రాష్ట్రాలు?

జ. ఉత్తర ప్రదేశ్, మహారాష్ట్ర, బీహార్, పశ్చిమబెంగాల్, ఆంధ్రప్రదేశ్

106. సముద్రతీరం ఎక్కువగా ఉన్న రాష్ట్రం గుజరాత్, రెండో స్థానం?

జ. ఆంధ్రప్రదేశ్

SAKSHI

107. సముద్ర తీరం నుంచి ఉప్పు తయారయ్యే ప్రాంతాలు?

జ. శ్రీకాకుళం, విశాఖపట్నం, కాకినాడ, ఉప్పాడ, చినగంజాం

108. ఉప్పునీటి సరస్సు?

జ. పులికాట్ (460 చ.కి.మీ)

109. మంచి నీటి సరస్సు?

జ. కొల్లేరు (250 చ.కి.మీ)

110. ఆంధ్రప్రదేశ్‌లో అడవులు వ్యాప్తి ఎన్ని చ.కి.మీ?

జ. 63,810

111. ఆంధ్రప్రదేశ్ అడవుల పెంపకం పథకం ఎప్పుడు ప్రారంభమైంది?

జ. 1976

112. ఆంధ్రప్రదేశ్ అడవుల అభివృద్ధి సంస్థ ఏ సంవత్సరంలో స్థాపించారు?

జ. 1974

113. బీహారు, ఒరిస్సా, పశ్చిమబెంగాల్ తర్వాత ఎక్కువగా బొగ్గు నిల్వలున్న రాష్ట్రం?

జ. ఆంధ్రప్రదేశ్

114. ఆంధ్రప్రదేశ్‌లో ఎన్ని టన్నుల బొగ్గు నిల్వలు ఉన్నాయి?

జ. 1080 కోట్లు

115. బొగ్గును ఏమంటారు?

జ. నల్లబంగారం

116. సున్నపురాయి ఉత్పత్తిలో ప్రథమ స్థానం?

జ. కడప జిల్లా

117. ఆంధ్రప్రదేశ్‌లో నెల్లూరు జిల్లాలో ఏ నిల్వలు ఎక్కువ?

జ. అభ్రకం

118. ప్లాస్టిక్, ఎలక్ట్రికల్ సామాన్ల తయారీకి దేనిని ఉపయోగిస్తారు?

జ. అభ్రకం

119. శ్రీకాకుళం, ప్రకాశం జిల్లాల్లో లభించేది ?

జ. మాంగనీస్

120. ప్రపంచంలో ముగ్గురాయి నిల్వలలో ప్రథమ స్థానం?

జ. ఆంధ్రప్రదేశ్

121. దేశంలో మొత్తం ముగ్గురాయి నిల్వల్లో మనరాష్ట్రంలో నిల్వలు?

జ. 98 శాతం

122. సిమెంట్ వస్తువుల తయారీకి చాలాముఖ్యమైన ఖనిజం?

జ. రాతినార

123. ముగ్గురాయి నిల్వలు ఎక్కువగా ఉన్న జిల్లాలు?

జ. కడప, కర్నూలు, అనంతపురం, మహబూబ్ నగర్

124. క్వార్జ్ ఏ జిల్లాల్లో లభ్యమవుతుంది?

జ. తెలంగాణ

125. పగులు రాయిని ఏమంటారు?

జ. క్వార్జ్

126. చిత్తూరు జిల్లా కుప్పం వేటికి ప్రసిద్ధి?

జ. గ్రానైట్ రాళ్లు

127. కర్నూలు జిల్లాలోని బేతంచెర్ల వేటికి ప్రసిద్ధి?

జ. నాపరాళ్లకు

128. ఖమ్మం, గుంటూరు జిల్లాల్లో ఏ నిధులున్నాయి?

జ. చలువరాతి

129. ఆర్థికాభివృద్ధికి కొలమానం?

జ. తలసరి ఆదాయం

130. ప్రాథమిక రంగం ప్రాధాన్యత తగ్గితే ఏ రంగాల ప్రాధాన్యత పెరుగుతుంది?

జ. ద్వితీయ, తృతీయ రంగాలు

131. ఆర్థిక వృద్ధితోపాటు ఆర్థిక వ్యవస్థలో ఎటువంటి మార్పులు జరిగితేనే ఆర్థికాభివృద్ధి సాధ్యం?

జ. నిర్మాణాత్మకమైన

132. 1991-2001 మధ్యకాలంలో జనాభా పెరుగుదల రేటును నియంత్రించిన రాష్ట్రాల్లో ఆంధ్రప్రదేశ్ స్థానం?

జ. మొదటి స్థానం

132.1.2008-09 లెక్కల ప్రకారం ఆంధ్రప్రదేశ్ తలసరి ఆదాయం?

జ. 26,983 రూపాయలు

133. 2001-2002 సంవత్సరంలో ఆంధ్రప్రదేశ్ తలసరి ఆదాయ వృద్ధిరేటు ?

జ. 3.86

134. 2008-09 సంవత్సరాల్లో ఆంధ్రప్రదేశ్ తలసరి ఆదాయం వృద్ధి రేటు?

జ. 3.01

135. తలసరి ఆదాయ వృద్ధి రేటును పరిశీలిస్తే 2000-01 సంవత్సరంలో 7.44 శాతం నుంచి 2007-08 నాటికి ఎంత శాతానికి పెరిగింది?

జ. 9.61 శాతం

136. దేనిని సాధించడానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టింది?

జ. సాంఘిక న్యాయం

137. ప్రతి ప్రభుత్వం మొట్ట మొదటి లక్ష్యం?

జ. సంక్షేమం, మెరుగుపడే జీవన ప్రమాణాన్ని అందించడం

138. పిల్లల కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు?

జ. జననీ సురక్షా యోజన, కిశోర బాలికా యోజన

139. వితంతు పెన్షన్ స్కీమ్, పావలా వడ్డీ పథకం, డ్వాక్రా, అభయహస్తం ఎవరి కోసం నిర్దేశించిన సంక్షేమ పథకాలు?

జ. మహిళలు

140. మైనారిటీల సంక్షేమ పథకాలు?

జ. పోస్ట్ మెట్రిక్ ఉపకార వేతనాలు, చదువుల ఫీజు రాయితీ

141. గురుకులాలు, ఐటీడీఏ, గిరిజన కో-ఆపరేటివ్ కార్పొరేషన్, ఎస్‌టీ సహకార విత్త సంఘాలు, గిరిజన గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి సంస్థ(2007), లాంటి పథకాలు ఏ వర్గాల వారికి నిర్దేశించినవి?

జ. గిరిజనులకు

142. నీటి పారుదల, భారీ పరిశ్రమల విషయంలో అధికంగా ఉన్నవి?

జ. అసమానతలు

143. ఆంధ్రప్రదేశ్‌లోని గ్రామీణ, పట్టణ ప్రాంతాల మధ్య పెరుగుతున్న అసమానతలు, విద్య, ఆరోగ్య రంగాల్లో వెనుకబడి ఉండడం లాంటి అంశాలు దేనికి ఆటంకంగా ఉంటాయి?

జ. రాష్ట్ర ఆర్థికాభివృద్ధికి

144. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ ఎదుర్కొంటున్న ముఖ్యమైన అభివృద్ధి సమస్యలు?

జ. తక్కువ ఆర్థిక వృద్ధిరేటు, వెనుకబడిన సామాజిక సేవలు

SAKSHI